GOVERNMENT OF INDIA
NATIONAL LIBRARY, CALCUTTA

Class No. Te 821

Book No. So 184

N. L. 38.

MGIPC—S1—19 LNL/62—27-3-63—100,000.

. NATIONAL LIBRARY

This book was taken from the Library on the date last stamped. A late fee of 1 anna or 6 nP. will be charged for each day the book is kept beyond a month.

శ్రీ

బుధభూషణము.

మొదటికూర్పు 1000 ప్రతులు

గ్రంథకర్త

ఆదిపూడి. సోమనాథరావు

పిఠాపురము

గోదావరిజిల్లా

1920

All Rights Reserved.

వెల 0-6-0] [Re. 0-6-0.

వి. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.



బ్రహ్మశ్రీ మొక్కపాటి సుబ్బరాయఁడుగారు, బి. ఏ.

శ్రీ

సీ. మాఱుచుండెడునట్టి * సంసారమందు
నెందఱో పుట్టిగిట్టుచు * నుందురందు
నెవని పుట్టుక చే వంశ * మెలమిఁ జెందు
వానిజన్మం బెజన్మంబు * వసుధయందు

భర్తృహరి.

బ్ర॥ శ్రీ॥ మొక్కపాటి సుబ్బారాయఁడుగారు, బి. ఏ.

వీరు సకలకలా పరిపూర్ణుండగు శరచ్చంద్రునివలె విక్రమనామసంవత్సర ఆశ్వయుజశుద్ధ పూర్ణిమనాఁడు గోదావరిజిల్లాలోని స్వగ్రామంబగు గంగ్రేడులో జన్మించిరి. వీరిది గొప్పపండితవంశము. వీరి పినతాతగారగు బ్ర॥ శ్రీ॥ మొక్కపాటి సదాశివ శాస్త్రిగారు చతుశ్శాస్త్ర పండితులై ప్రసిద్ధిఁ గాంచిరి. వీరిపినతండ్రిగారగు బ్ర॥ శ్రీ॥ మొక్కపాటి సూర్యనారాయణశాస్త్రిగారు బందరు నోబెల్ కళాశాలలో సంస్కృతపండితులుగానున్నారు. మనసుబ్బరాయఁడుగారు మొదట ఆచంటలోఁ జదివి మధ్యమకక్ష్యాపరీక్ష (Middle School Ex-

amination)లోఁ గడ తేఱి తరువాత బందరు నోబల్ కళాశాలలోఁ బ్రవేశించి విద్యనభ్యసించిరి. వీరు తీవ్రబుద్ధియును, వినయవిధేయతలును, విద్యానురాగమును గలిగి తమతోడి విద్యార్థులలోఁ జుక్కలనడిమి చంద్రునివలెఁ బ్రకాశించుచు నుపాధ్యాయుల కెల్లరకుఁ బ్రీతి పాత్రులై మెలంగుచుండిరి. వీరు విఖ్యాతులగు దివాన్ బహద్దర్ శ్రీరఘుపతి వేంకటరత్నము నాయుఁడు ఎం. ఏ, ఎల్. టి. గారి యత్యంతప్రియ శిష్యుల లోనొకరు. వీరు దమ 19 వ యేటఁ బట్టపరీక్షలోఁ గృతార్థులయిరి. వీరాపరీక్షలోఁ నాంగ్ల భాషాభాగమున నుత్తరసర్తారులలోఁ బ్రథమస్థానము నలంకరించి మెక్ డానెల్డ్ పైడిపతకమును బహుమతిగాఁబడిసిరి. ఇదిగాక గొప్పకైస్తవ పండితులకే కాని తదితరులకుఁ గష్టసాధ్యమగు పీటర్ కేటర్ అను బైబిలు పరీక్షలోను తీర్ణులై శతరూప్యముల పారితోషికమును గూడఁబొందిరి. ఇదంతయు వీరికిఁగల యాంగ్లభాషా పాండిత్యమును బ్రకటించుచున్నయది. వీరిట్లు ఆంగ్లమునందే గాక ఆంధ్రభాషయందును అత్యంతానురాగముగలిగి యాభాషయందు గొప్పపాండిత్యము నలవరించుకొనియుండిరి. శ్రీపిఠాపురము రాజాగారి యాస్థాన కవీంద్రులుగా నుండి మిక్కిలి పేరువడసిన సోదరకవులగు బ్ర॥ శ్రీ॥ దేవులపల్లి

సుబ్బరాయ వేంకటకృష్ణశాస్త్రులచే రచియింపఁబడిన మహేంద్రవిజయ నయనోల్లాసములను సుప్రబంధములకు వీరు ఆద్భుతమైన యుపోద్ఘాతములను వ్రాసియున్నారు. ఇదివీరి యాంధ్రభాషా వైదుష్యమును వేయినోళ్ల నుద్ఘోషించుచున్నయది. ఇదిగాక వీరికిఁ గవనమునందును నైపుణ్యముగలదు. చిన్నతనమునందే భక్తి రసపూరితములయిన చక్కని పద్యములనల్లి బందరు ప్రార్థనాసమాజములో వినువారివీనులకు విందుగఁ జదువుచుండెడివారట. మిల్టన్ మహాకవిచే నంధత్వమును గూర్చి రచియింపబడిన యాంగ్ల పద్యములకు సరియైన తెనుఁగు పద్యములనుగూడ వీరురచియించి యున్నారు. ఇవిముద్దుల మూట గట్టుచున్నయవి. పట్టపరీక్షలోఁ గడ తేఱిన తరువాత వీరొక సంవత్సరము కాకినాడలోని పిఠాపురము రాజాగారి కళాశాలయందును ఒకసంవత్సరము దాము విద్యనభ్యసించిన బందరు కళాశాలయందును అయిదు సంవత్సరములు చెన్నపురిలోని జమీన్దారుల 'న్యూయింగ్టన్' పాఠశాలలోను ఉపాధ్యాయులుగా నుండిరి. న్యూ యింగ్టన్లోని జమీన్దారులందఱును వీరి సౌజన్యమునకు మెచ్చికొని వీరినిమిక్కిలి గౌరవముతోఁ జూచుచుండెడివారు. 1906 వ సంవత్సరమున వీరు శ్రీపిఠాపురము రాజాగారికి నాంతరంగిక కార్యదర్శిగఁ

బిలాపురము విచ్చేసిరి. ఆపదవిలో నుండినయైదు సంవత్స
రములును బండితగోష్ఠిలోఁ గడపి న్యాయ శాస్త్రములలో
బరిపూర్ణ పరిచయమును గలిగించుకొనిరి. తరువాతనొక
సంవత్సరము ఉపమంత్రిగానుండి మంత్రిపదవికిఁ గావలసిన
యోగ్యతను సంపాదించుకొనిరి. అన్ని విధముల చేతను మంత్రి
గానుండుటకు యోగ్యులని తెలిసి శ్రీరాజాగారు వీరిని ఐదు
వందల రూప్యముల వేతనముమీఁద నా పదవిలో నియ
మించిరి. వీరునుక్రమముపైఁ బ్రభువుంచిన విశ్వాసమునకు లేశ
మైనను భంగము కలుగకుండునట్లు మిక్కిలి మెలఁకువతోను
సంపూర్ణస్వామి భక్తితోనూ దమయుద్యోగమును నొక్కటే
విధముగ నాతేండ్లు నిర్వహించి ప్రభువుయొక్క సంపూర్ణాను
గ్రహమునకుఁ బాత్రులైరి. ప్రభువుయొక్క నామము చిర
స్థాయిగా నుండునట్లు సూర్యరాయ నిఘంటువను గొప్ప
యాంధ్రకోశమును నిర్మించుటకును, శాస్త్రములయందభి
రుచికల్గునట్లు దసరా పండుగలోఁ బండితపరీక్షలు జరగుట
కును సర్వసామాన్యముగ నందఱకును దెలియునట్లు వేదాంత
శాస్త్రమును శంకరభాష్యాను సారముగఁ దెనిఁగించుటకును
దగిన యేర్పాటులు వీరికాలములోఁ జేయఁబడెను. బంధు
మిత్రులకును బీదసాదలకును, కవిగాయకులకును, సంస్కృ

తాంధ్రభాషాకోవిదులకును వీరు మహోపకార మొనర్చిరి. వీరుసర్వసులభులు, నిగర్వులు, ఉదారహృదయులు, పరమ శాంతస్వభావులు. ఇట్టి పుత్రరత్నమును గన్నమాత యొక వంకను ఇట్టి సుమంత్రిని బడసిన ప్రభువొకవంకను ఇట్టిపతిని గాంచిన సతీతిలక మొకవంకను ఇట్టి పరమమిత్రుని సంపాదించికొనిన మిత్రులొకవంకను ఇట్టి రసికునిగన్న కవి బుధవరులొకవంకను ఇట్టి కరుణాశివును బడసిన దీనులొకవంకను ఇట్టికులభూషణుని గాంచిన బంధువులొకవంకను దద్వియోగమున కోర్వజాలక శోకసాగరమున మునుగుచుండ నీయాంధ్ర పుత్రరత్నము దన 39 వ యేట అనఁగా కాళయుక్తి నామ సంవత్సర మార్గశిర బహుళ చతుర్థి శనివారముదయమున కీర్తి శేషుండయ్యెను. వేయేల వీరియకాల మరణమునకు వగవనియాంధ్రుఁడే లేఁడనిన నతిశయోక్తికాఁ జాలదు. ఆర్యావర్తమునందేగాక ప్రపంచము నందంతటను వ్యాపించి మహాత్ముల కెందఱకో యకాలమృత్యువు నాపాదించిన 'ఇన్ఫ్లుయన్జా' అను విషజ్వరమే వీరియకాల మృత్యువునకును గారణమయ్యెను. పరమకరుణాళువగు పరమేశ్వరుఁడు వీరి యాత్మకు శాంతిని బ్రసాదించుఁగాక.

ఆ. సోమనాథరావు.

అంకితము.

సీ. రాజుతోఁజెప్పినా * ప్రార్థనల్ దీర్చితి
వెన్ని యోమార్లనే * నెట్లుమఱతు
మిత్రమండలిలోన * మెచ్చుకొంటివినన్ను
నెన్ని యోమార్లనే * నెట్లుమఱతు
నాపద్యములఁజూచి * ననుగొనియాడితి
వెన్ని యోమార్లనే * నెట్లుమఱతు
నీదుఃఖములనెల్ల * నెఱి నెఱింగించితి
వెన్ని యోమార్లనే * నెట్లుమఱతుఁ
గీ. బూర్ణమతితోడనీబుధ * భూషణంబు
నంకితంబిత్తునాత్మచే * నందుకొనుము
మొక్కపాటికులాబ్ధిసం * పూర్ణచంద్ర
అమలగుణసాంద్ర! సుబ్బరా * యా! బుధేంద్ర!

ఆదిపూడి. సోమనాథరావు,

THE UNIVERSAL PRAYER.

సర్వసమ్మతప్రార్థన.

ఏకపాది

వివిధదేశములందు * వివిధకాలముల
వివిధస్థితులనుండు * వివిధమానవులు
వివిధనామములచేఁ * బిలిచిపూజింప
నొప్పారుచుండెడు * నోసర్వజనక.

వలదనిమదినీవు * వచియించుదాని
నతిశయనరకమం * చనిపీడనిమ్ము
చేయఁకమదినీవు * చెప్పెడుదాని
నతిశయస్వర్గమం * చనిచేయనిమ్ము.

సరియైనమార్గానఁ * జనుచుంటినేని
నా తెన్నునందెన * న్నరుగంగనిమ్ము
ఘోరానిత్రోవఁబో * వుచునుంటినేని
దగుదారిఁగనుఁగొనఁ * దగుతెల్వినిమ్ము.

దయచేసినీవిడ్డ * దానినిగూర్చి
తగనిగర్వమ్మును * దాల్పనీయకుము
తగదనినీవీని * దానికతృప్తిఁ
గనకుండఁగన్గృపఁ * గాపాడుసతతము.

పరులదుఃఖమ్మును * భావింపనిమ్ము
ఒరులదోషమునెంచ * కుండఁగనిమ్ము
ఇతరులసేదయ * నెట్టులుగాంతు
నాదయతోడన * న్నటులెకన్గొనుము.

నేఁడుశాంతియుభుక్తి * నేఁగంసుఁగాక
ఎవరికినిలనద్ది * యెంతగావలెనో
యెఱిఁగియుండదఅకునీ * విడుదువుగాన
నీయిచ్ఛయేసదా * నెఱవేఱుఁగాక.

ALEXANDER POPE.

అలెగ్జాండర్ పోప్.

2

AN ODE TO CREATION.

సృష్టిగానము.

౧. అతివిశాలంబునుత్తుంగ * మై చెలంగి
ఘనవిమలనీలకాంతిసం * గతి వెలింగి
జ్యోతిసంతానవృతమయి * యొప్పునింగి
సృష్టికర్తనె ఘోషించుఁ * జిత్రభంగి. ౧

జననమిచ్చినవిభుశక్తి * దినదినమ్ము
భానుఁడింతేనివిసువక * ప్రకటపఱచి
సర్వశక్తుచమత్కృతి * సరళరీతి
దేశదేశంబులందెల్లఁ * దేటపఱచు. ౨

సంజపడఁగానె చంద్రుండు * చక్కవచ్చి
చిత్రభానునితరువాతి * చిత్రచరిత
స్వీయజన్మచరిత్రతోఁ * జేర్చి తెలుపుఁ
గూర్మిభూదేవి రేయియూఁ * గొట్టివినఁగ. 3.

చుట్టుముట్టువెలింగెడి * చుక్కలెల్లఁ
గ్రమమువీడక వచ్చెడు * గ్రహములెల్లఁ
జననమిచ్చినశుభవార్తఁ * జాటికొనుచు
నొక్కకొననుండిచనునుమ * ఱొక్కకొనకు. ౪

నెమ్మదిగ మానమునుదాల్చి * నింగిచుట్టు
నొక్కగతి నివిదిరుగుచు * నున్న నేమి?
తెల్లముగ వెల్గుపీనివో * తెన్నులందు
సన్న సవ్వడియైన లే * కున్న నేమి? ౫

‘ అమ్మహాసృష్టికర్తయే * మమ్ముఁజేసె ’
నంచు నెలుఁగెత్తిమించిరా * వించుచుండు
వీనిగానంబుజ్ఞానుల * వీనులందు
నెంతయునువిందుసేయుని * రంతరంబు. ౬

JOSEPH ADDISON.

జోసెఫ్ అడ్డిసన్.

3

MERCY.

దయ.

(*Merchant of Venice*)

చ. భువికిదివంబునుండివడిఁ
బొరిదుగఁ జారెడివానకైవడిన్
ప్రవిమలమహాదయామృతము
స్వాంతమునుండితనంత రావలెన్

దవిలిబలాత్కరించినను
    దానదివచ్చునెమ్మెన్నఁడేనియున్
దివినినెవండుపిండెఁగడుఁ
    దీయనిధారలఁబొందుకోరికన్ ? ౧

క. ఇరువురథన్యులఁజేయును
గరమొప్పఁగనిచ్చువానిఁ * గైకొనువానిన్
ధరలోనదయనుమించిన
వరగుణమన్యంబుగలదె * వర్ణింపఁగన్ ? ౨

ఉ. పట్టముగట్టుకొన్ననృప
    వర్యునకున్ మకుటంబుమించి చూ
పట్టెనుమండనంబుగద
    భవ్యదయాగుణమాగుణంబుఁజే
పట్టెడువాఁడెధన్యుఁడుగ్ర
    పాబలమన్నిటిలోనమిన్నయౌ
నిట్టిమహాగుణంబుమది
    నేలఁగనేలతలంపరోజనుల్ ? 3

ఉ. రాజులదర్పమున్ మఱియు
    రాజులప్రాకృతికాధికారమున్

రాజులప్రాభవంబునుధ
రన్ ప్రకటించుచుచాభీతిఁగొల్పుచున్
రాజిలురాజదండపుఁబ
రాక్రమధాటినిదాఁటిసత్కృపా
తేజమురాజచిత్తముల
దివ్యతరంగవెల్గుచుండెడిన్. ౪

గీ. దైవమట్టులుభవ్యప్ర * భావగరిమఁ
దానుబట్టాభిషిక్తమై * ధరణిధవుల
హృదయసింహాసనమ్మునఁ * బాదలుకతనఁ
గేవలముదైవగుణమొయీ * కృపనిజమ్ము. ౫

గీ. న్యాయమునకీదయాస్నేహ * మబ్బెనేనిఁ
జెప్పఁదరమానెయప్పటి * యొప్పిదమ్ము
ప్రాకృతిశక్తియునుగూడఁ * ప్రబలమైన
దివ్యశక్తిగనప్పుడు * తేజరిల్లు. ౬

ఉ. కావునలేశమున్గరుణ
గల్గనిన్యాయమొకోరదేనినీ
భావమునందునొక్కపరి
బాగుగయోజనఁజేసిచూడుమా.

దైవమునీవలెన్ దయను
    దాల్పక న్యాయమె చేయఁ బూనుచోఁ
బావన మోక్షమున్బడయ
    వాఁడొకఁడేనియునుండఁగల్గునే ?

గీ. మఱియుఁ గృపఁ జూడవేయుని * మనముచేయు
ప్రార్థనను బట్టి మాచిన్ * బరుల యెడల
మనముదయఁ జూపఁగావలె * ననెడునట్టి
యర్థ మెంతయుస్పష్టమై * యలరుఁగాదె !

WILLIAM SHAKSPEARE.

విలియం షేక్స్పియర్.

4

DEATH'S FINAL CONQUEST.

మృత్యువిజయము.

చ. తిరములుగావునీడలగ
    తిరుగడుఁజంచలముల్ దలంపఁగా
ధరనుగులాధికారములు
    దప్పక నాశనమొందుమృత్యుభీ

కరహతినుండికాచికొనఁ
    గాఁగవచాదులు లేవు రాజులున్
మరణావుమంచుచేతులకు
    మానకచిక్కుడురెట్టివారలే. ౧

గీ. దండమకుటాదులనుబట్టి * ధరణిఁగూల్చి
పాలకొండవండ్లతోఁబాటు * వానిఁగూడ
మట్టిలోపలఁగలిపిన * మత్వమిచ్చు
నద్దియునుమృత్యుదేవత * కెదురులేదు. ౨

ఉ. కొండలుకత్తులన్ జనులఁ
    గూల్చిరణస్థలిఁగుప్పవోసితా
మంనునవీనకీర్తిలతి
    కావలినాటగవచ్చుఁగానిచే
రొందినయాబలంబుతుద
    కొందులయంబుపరస్పరంబుగా
ల్పొందినసందవచ్చుఁగడ
    కందలుమిత్తికిలొంగిపోవలెన్ 3

గీ. వీరులనువారుమొగములు * వెల్లఁబోయి
మరణమునకునుజెలివోయి * యురుగువేళ

నణఁచుకొనవలె నణఁగులు * గొణఁగులెల్ల
మనవిచనవులుమృతిముందుఁ * బనికిరావు. ౪

గీ. ఫాలమందుండుపూదండ * వాడుచుండ
గర్వపడనేలమీఁఘన * కార్యములకు
వీరరక్తంబుదనపయిఁ * బాఱుచుండ
నెఱ్ఱగా మృత్యుబలిపీఠ * మెసఁగెనిదిగో. ౫

గీ. బలిగమీశీర్షములునురా * వలయునిటకె
యుందఱకునుసమాధియే * యంతమయ్యు
నందుఁబువుపూచిధర్మాత్ము * లైనవారి
పనులుమాత్రమె వెదజిమ్ముఁ * బరిమళమ్ము. ౬

JAMES SHIRLEY.

జెమ్స్ షిర్లె.

5

THE CHARACTER OF A HAPPY LIFE

సుఖజీవనము.

సీ. అన్యబుద్ధి దాసుఁ * డగుచువర్తింపక
స్వసుబుద్ధికవచమై * వఱలువాని

సరళసత్యమునందు * సంచారమొనరించు
నేరుపెనేరుపై * నెగడువాని
కామాదివైరివ * ర్గమ్ముఁగెల్చినవాని
మృతికిసిద్ధమ్ముగా * మెలఁగువాని
దూషణభూషణా * దులకులొంగనివాని
లేశమైననుజింత * లేనివాని

గీ. ఎంతయునదృష్టవశమున * వృద్ధిగన్న
వారికిందేనియునసూయ * పడనివాని
దురితమననేమొయెఱుఁగక * పరఁగువాని
జన్మమునువిద్యయునుగూడ * సార్థకములు.

సీ. విమలవృత్తమెకాని * వేఱెఱుంగనివాని
రాజతంత్రమ్ములు * రానివాని
చేసిముఖస్తుతుల్ * చెరుపనేరనివాని
యేమన్నతనవిధి * నెసఁగువాని
యంతరాత్మయెతన * యతిదృఢంబైనట్టి
శరణాలయంబుగఁ * జనెడువాని
యదలించిపొదలించి * యార్జించువారలు
నరకుసేయనియట్టి * సిరులవాని

గీ. యిమ్మనుచుఁగాక * యెంతరో యిచ్చెననుచు
రేపుమాపును దేవుఁగీ * ర్తించువాని
భక్తులకుమార్గదర్శియై * ప్రబలువాని
జన్మమునువిద్యయునుగూడ * సార్థకములు. ౨

గీ. ధర్మమందిచ్చఁగోల్పుపో * త్తమ్ముతోనో
సద్గుణమ్ములప్రోవగు * సఖునితోనో
యనుదినముశుభదినముగా * నలరువాని
జన్మమునువిద్యయునుగూడ * సార్థకములు. 3

గీ. వృద్ధియందాశ క్షయమందు * భీతియనెడు
దాస్యబంధమ్ములనువీడి * తనకుఁదాను
భూమిలేకున్నఁబ్రభువుగాఁ * బాలుచునితఁడు
ఏమిలేకున్ననీతని * కెల్లఁగలదు. ౪

SIR HENRY WOTTON.

సర్. హెన్రి. వాట్టన్.

6

ODE ON SOLITUDE.

ఏకాంతవాసము.

గీ. ఆవులిడఁబాలుపొలములా * హారమీయ
గొఱ్ఱెలున్ని నిబట్టల * కొఱకునొసఁగ

వేసవినినీడలోఁదవించి * వృక్షతతులు
చలినిజలిగాచుకొననిప్పు * కలనుగూర్ప ౧

గీ. తండ్రికడనుండియాస్తిగాఁ * దానుగన్న
కొన్నిమెకరాలభూమితోఁ * గోర్కెదీరి
తననివాసంపుగాలితోఁ * దనివినొంది
యున్నవాఁడెసుఖంబుగా * మన్నవాఁడు ౨

గీ. కొంతచదువుచుఁగొంతవి * శ్రాంతిఁగొనుచుఁ
దలపసుఖమిడుదైవముఁ * దలఁచికొనుచు
దివముపనులెల్లఁదిన్నగాఁ * దీర్చికొనుచు
నిత్తైమునురేయిహాయిగా * నిద్రగనుచు 3

గీ. మంచియారోగ్యదశనునె * మ్మదిగనుండి
గంటలుదినమ్ములేండ్లుసు * ఖమ్ముగాను
బరులజోక్యమెలేకయె * వ్వండుగడపు
వాఁడెనిజముగధన్యుండు * వసుధయందు ౪

గీ. మనుజుఁడుగాకిట్లుపరులును * గననియట్లు
మృతిఁగనుడుఁగాకచింతింప * నెవరులేక

యొచటనామేనుజూరనో * యెవరికైన
నొక్క శిలయేనియును జెప్ప * కుండుఁగాక. గీ

ALEXANDER POPE.

అలెగ్జాండర్. పోప్.

7

YUSSOUF.

యూసుఫ్ లేక ఔదార్యము.

ఏకపాది.

యూసుఫుడేగాకు * నొకఁడొకరాత్రి
వడివడిఁబఱతెంచి * వాఁకిటనిలచి
వినవయ్య నేనొక * వెలివేయఁబడిన
వాఁడనుభయమున * వణఁకుచున్నాను.
అధికారమనువిల్లు * నధికారులెల్ల
వంచినన్గూల్పంగ * వాంఛించినారు
తలదాచికొనుటకుఁ * దావులేకున్న
యూసుఫెమనలోన * యోగ్యుండటంచు
మనవారలాడెను * మాటలాలించి

గ్రాసవాసములనీ * కడఁగందుసరించుఁ
బరువెత్తికొనియుదె * వచ్చినాననియె

అనవినియాయూసు * ఫాతనికనియె
నీగుడారమునాది * యేకాదుసుమ్ము
ఆదేవునిదిగూడ * నైనమందిరము
వచ్చిసుఖమ్ముగా * వసియింపుమిటను
మనగుడారములపై * మహిమతో నేవఁడు
రాత్రియున్నవలను * రమ్యమ్ములైన
కప్పులనిర్మించి * క్రాలుచున్నాఁడో
యెవనిగుమ్మమ్మున * నెవరింతవఱకు
లేదనుమాటనా * లింపకున్నారో
ఆదేవుకోశంబు * సందునేఁగొనెడు
సట్టులేనాకోశ * మంచునునీవుఁ
దనివిదీరఁగఁగొమ్ము * ధారాళముగను

అనిపల్కెయాయూసు * ఫానాటిరాత్రి।
ప్రీతితోనతిథికి * విందొనరించి

తెల్లవాఱకముందె * తిన్నగా లేపి
వలసినవస్తుసు * వర్ణంబులివిగో
తప్పించుకొనసినీవు * దరలిపోవుటకు
జీను వేయఁగఁబడి * సిద్ధమైయున్న
వడిగఁబర్విడఁగల * వారువంబదిగో
తెలవాఱనెవ్వరు * దెలియకమున్న
పొమ్మనియాతసి * ప్రోత్సాహపఱిచె
వెల్లుదీపముతన * వెలుఁగుదగ్గకయె
మఱియొకదీపముఁ * మండింపఁగరణి
ఘనుఁడనుదనదగు * ఘనతదగ్గకయే
ఘనులుగాఁబనులను * గావింపఁగాదె !

- —

అంతమనోనిగ్ర * హంబుచేఁగన్న
వెలుఁగుచేనాత్మలో * వెలుఁగుదీపముసఁ
దనముఖంబెంతయుఁ * దనరారుచుండ
మోకాళ్లపైనిల్చి * మోమునువాంచి
ఫాలంబుయూసుఫు * పాణిపైఁబెట్టి
యతిథియిట్లనిపల్కె * నాయాసపడుచు
నిన్నిట్టులో నాథ ! * నేవిడఁజాల

నుపకారమిదేనీకు * నొసరించువాఁడ
నిపుడునీచేసిన * యీమేళ్ళ నెల్ల
నెవరికిఁ జేసితో * యీవెఱుంగుదువె ?
నీపుత్రునింజంపి * నేరమ్ముచేసి
యెదుటనున్నట్టియీ * యిబ్రహామునకె !

అనఁగానె యీయూసు * ఘాతనిఁ జూచి
నన్నుండి నేఁడొక్క * నాచెడుతలఁపు.
మఱిరాక నీవెంట * మాయమైపోవు
నడవికిఁగావున * నాయుపకృతికి
మూఁడింతలసువర్ణ * ములనిత్తుఁగొనుము
తొలిచూలుగావున * దుఃఖించుచుంటిఁ
బగలును రేయియు * వదలక మదిని
ఈశ్వరకృత్యమ్ము * లెల్లనుదలఁప
న్యాయమ్ముతోఁ దూఁచి * నట్టులు వెలయు
మత్ప్రియపుత్ర ! నె * మ్మదినుండుమింకఁ
బ్రతిఫలంబంధెనిఁక * వధియించినతఁడు.

JAMES RUSSEDL LOWELL.

జేమ్స్ రస్సెల్ లోవెల్.

8

GOODNESS AND GREATNESS.

సౌజన్యము, ఘనత.

గీ. యోగ్యుఁడై పాటుపడుచుండు * నుత్తమునకుఁ
దగినమానధనమ్ములు * దఱచుగాను
గలుగవది యేలమిత్రమా! కలిగెనేని
విఘ్నపడనేలయనని ట్లు * వినిచెనొకఁడు. ౧

గీ. ఉత్తమాఁడేల యోగ్యున * కుండఁదగిన
వెన్ని? విత్తమ? బిరుదులా? * హేమరచిత
దామమా? యధికారమా? * దానుగూల్చి
కుప్పవోసినశిరములా? * చెప్పుసఖుఁడ! ౨

క. మంచితనమ్మును ఘనతయు
నరిచితగమ్యములుగాని * యవిమెట్టులుగా
వంచని పెద్దలు చెప్పుదు
రెంచఁగసుజనునకు లేవె * యిలనిధులుసఖుల్. 3

గీ. పిల్లకూపిరియట్టులు * వికృతిలేని
మూఁడునిధులుండు యోగ్యుఁడౌ * పురుషునకును

ప్రాణమొకటి ; కృపాయుత * స్వాంతమొకటి ;
శుద్ధభావంబులొప్పెడు * బుద్ధియొకటి. ౪

గీ. దివముకంటెనునిశికంటెఁ * దిరములయినె
సఖులుముగ్వురుగలరు స * జ్జనునకెపుడు
దానొకఁడు ; దన్నుఁజేసిన * దైవమొకఁడు ;
మఱియునాదేవదూతయా * మరణమొకటి. ౫

[దీనిని వ్రాసినవారెవరో తెలియదు]

9

PRAYER.

ప్రార్థన.

(Mote D'Arthur)

గీ. ఒక్కటేమంచియాచార * ముందునేని
లోకమంతయుఁజెడునని * లోకమందు
నూతనాచారములకును * బ్రాతవెల్లఁ
దావులొసఁగుచుమాఱుచుఁ * దరలుచుండు. ౧

గీ. పలుతెఱంగుల దైవమ్మె * స్వయముగాను
వెలయునిట్టులు వింతగా * విశ్వమందు
జీవితము పూర్ణమయ్యెనేఁ * జేసినట్టి
పనుల దైవమ్మె పరిశుద్ధ * పఱచుఁగాక. ౨

గీ. ఉడిగినా చింత నెమ్మది * నుండుమింకఁ
దిరుగనా మోముఁ గనఁ దట * స్థింపదేని
స్వామిఁ బ్రార్థింపు నాయాత్మ * శాంతికొఱకుఁ
బ్రార్థనకు నద్భుతంబగు * బలము కలదు. 3

గీ. అనుకొనెడు కంటె నధికము * య్యేది యొనర్పఁ
గానని చేయు ప్రార్థన * మానసమునఁ
జిమ్ముమః అనుండి మొగయునీ * ధమ్ముకరణి
నెగయుఁగా వుతనాకయి * పగలు రేయి. ౪

తే. దైవము నెఱింగియును గూడఁ * దమను గూర్చి
భావము నమిత్రుల నుకొను * వారిఁ గూర్చి
చేతులను నెత్తి ప్రార్థన * సేయరేని
వారె యంధులు పశుసముల్ * వారె జగతి. ౫

గీ. నిజముగాఁ బ్రార్థన మొసల్ప * నేర్చి రేని
విశ్వనాథుని చరణార * విందమపుడు

బైడిగొలుసులచేతను * వసుధచుట్టు
గట్టిగానన్ని విధములఁ * గట్టఁబడదె.

ALFRED TENNYSON.

ఆల్ఫ్రెడ్ టెన్నిసన్

10

A PSALM OF LIFE.

జీవగీతము.

గీ. బాహ్యభావమ్ము వస్తుత * త్త్వమ్ముగాదు
ఆత్మజడమగుఁ జైతన్య * మడఁగనేని
గాననాశావిహీనత * దీనుఁడగుచు
జీవితము వట్టికలయని * చెప్పఁబోకు. ౧

గీ. నమ్ము దేహాంతమాత్మకం * తంబుగాదు
చేతనాత్మకసత్యమ్ము * జీవితమ్ము
మట్టిలోఁ బుట్టి మట్టిలోఁ * గిట్టునదను
మాటయాత్మ గురించిన * మాటగాదు. ౨

గీ. విషయభోగమ్ములే కాని * వెతలె కాని
జీవితోద్దేశమార్గముల్ * గావు కావు.

నాఁడునాటికినాత్మయు * న్నతినిగాంచు
నట్లువర్తించుటయెజీవి * తాశయంబు. 3

గీ. కాలమాఁగదుకార్యమో * చాలఁగలదు
కడుబలమ్మునుధైర్యమ్ము * గలిగికూడ
మరణవాద్యమ్ములట్టులు * మందగతిని
గొట్టుకొనుచున్నయవిమన * గుండెలెల్ల. ౪

గీ. భూరిసంసారసంగ్రామ * భూమియందు
జీవితంబనునామహా * శిబిరమందు
మూఁగపశువుల * మ్యాకలఁబోలకుండ
వీరరత్నంబువై వడి * వెలుఁగుమెపుఁడు ౫

గీ. నమ్మకుభవిష్యమెంతసౌ * ఖ్యమ్మెయైనఁ
గడచిపోయినదెద్దియో * గడవనిమ్ము
దైవమునునమ్మిమదిలోన * ధైర్యమూని
చేయవలసినదంతయుఁ * జేయుమిపుడు. ౬

గీ. మనచరిత్రధన్యముగఁజేసి * కొనఁగవచ్చు
ననుచుఁదెలుపుచునుండును * ఘనులచరిత
తామువోయినతరువాతఁ * దమచరితలు ..
కాలమునఁగాలిజాడల * కరణినిలుచు. ౭

గీ. జీవితగభీరవార్థిపైఁ * బోవుచుండి
యోడపగులంగ నొంటిగా * నుండునట్టి
సోదరుం డెవ్వఁడేనివి * చూచెనేని
దిరుగ మదిలోన ధైర్యముఁ * దెచ్చుకొనును.

గీ. గానహృదయాన బెదరక * దేనికైన
ఫలము వడయుచు విడువక * పాటుపడుచుఁ
బాటుపడి వేచియుంటక * భ్యాసపడుచుఁ
గడఁగుదము లెండు కర్తవ్య * కార్యమునకు.

HENRY WORDSWORTH LONGFELLOW.

హెన్రి వర్డ్స్ వర్త్ లాంగ్ ఫెల్లో

11

NIGHT AND DEATH.

రాత్రి, మృత్యువు.

క. ఓ వింతఁ గొల్పు నిశిరో!
నీవిషయము దేవవాణి * నెటినెటిఁగింపం
గావిని నీనామంబును
మానవంశపు మూలమైన * మానిసి మొదటన్

ఆ. వె. దివ్యదీప్తియుట్లు * తేజరిల్లుచునుండు
నీలిమేలుకట్టుఁ * బోలుచుండు
పొలుపుమీఱునీన * భోమండలం బెట్టి
పాటుగనునోయంచు * వణఁక లేదె? ౨

గీ. కానియీయామింటసాంధ్యరా * గమునఁదడిసి
వెలయువలిమంచుతెరనుండి * వెడలివచ్చు
చుక్కగమితోడిచంద్రుని * జూచినంత
నామనుజుదృష్టికివికాస * మమరలేదె? ౩

గీ. అర్కుఁడా! నీవునీకిర * ణాళియందు
నిట్టులెంతయువింతగ * నింపునింపు
చీఁకటినిదాచినావంచు * లోకమందుఁ
దొలుదొలుతనెవ్వనికైనఁ * దోఁచియున్నె! ౪

గీ. కీటకములనునాకులఁ * గ్రిములఁగూడ
స్పష్టముగఁగన్నులకుఁజూపఁ * జాలునీవు
గోళకోటులనిట్టుల * గోచరముగ
నిడుదువనియూదినెవ్వఁడే * నెఱిఁగియున్నె! ౫

గీ. ఇట్టులుండంగఁజావున * కెంతొమనము
దత్తరిలితప్పికొనఁగను * దలఁపనేల?

అహము రేయందమును దాఁచి * సప్పుడిటులు
ఇహముదాఁచకయుండునే * మృతిసుఖమ్ము ? ౬

REV. J. BLANCO WHITE.

జే బ్లాంకో వైట్.

12

ASPIRATIONS OF YOUTH.

యువజనోత్కర్షము.

క. మన దేశపుఁ జరితమ్మున
మన పేరులు దిరముగాను * మనునట్టులుగా
మనమంతకంత పైఁ బైఁ
జను చొండఁగవలయుఁ గీర్తి * శైలముసయికీన్. ౧

క. పడవలసిన లేవలసినఁ
గడగండ్లన్నే నిగడకుఁ * గాంపవలసినన్
విడువక దేశహితమ్మునఁ
గడఁగెడువాఁడేఘనుండుఁ * గడుధన్యుఁడిలన్. ౨

క. మానవీనాథులమకుటపు
మానికములమించు శాస్త్ర * మాణిక్యములన్
జ్ఞానంబనుగనిలోఁదిగి
పూనికతోఁద్రవ్వి మనము * పొందగవలయున్. ౩

క. విద్యార్థులమై వేడ్కన్
విద్యాలయములనుజొచ్చి * వీరులమాడ్కిన్
విద్యలనుగొల్లగొనవలె
విద్యాప్రియులౌననంగ * విలసిల్లవలెన్. ౪

క. మునుముందుఁద్రోసికొనుచును
జనవలెఁగర్తవ్యమందుఁ * జరియింపవలెన్
అనఘచరిత్రము సుఖమని
యనుపమసుగుణాళియంద * మనిమెంచవలెన్. ౫

క. చిత్తమిది దేవదత్తం
బుత్తమపథమందుదీని * నుంచిజగత్తున్
సత్తమగుస్వర్గభూమిగ
నుత్తమకార్యములచేత * నొనరింపవలెన్. ౬

క. శీతపుభీతినిగుంపటి
చేతనుబోఁగొట్టు * మాతృసీమన్ బ్రేమన్

చేతులఁ జేతులఁగూర్చుచుఁ
చేతములకు జేతములను * జేర్చుచునవలెన్.

౬. పరజీవితసౌఖ్యమ్మును
బరదేశముసందెఁబడయు * భ్రాంతిని సీమల్
తిరిగినవృథగాడాడా
తిరిగినవారిగుదురంచుఁ * దెలియఁగవలెయున్.

JAMES MONTGOMERY.

జేమ్సు మాంట్గొమెరి